మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :256 ఎడిటర్: గొడిశాల సోమయ్య శుక్రవారం 14-02-2025 పేజీలు :4 వెల : 2రూ

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

# కొత్త ఐటీ బిల్లును సభలో ప్రవేశపెట్టిన కేంద్రం.

## అప్పటివరకు ఉభయ సభలు వాయిదా..




పార్లమెంట్ తొలి విడత బడ్జెట్ సమావేశాలు వాడివేడిగా ముగిశాయి. ఉభయసభలు మార్చి 10వ తేదీ వరకు వాయిదా పడ్డాయి. విపక్ష ఎంపీల తీవ్ర నిరసనల మధ్య వక్ఫ్‌బోర్డు సవరణ చట్టంపై %జీూజ% నివేదికను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది కేంద్రం.. %జీూజ% ఛైర్మన్ జగదాంబికాపాల్ నివేదికను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. నివేదికను ప్రవేశపెట్టగానే విపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఈ బిల్లుతో వక్ఫ్ బోర్డు ఆస్తులను లాక్కునే కుట్ర జరుగుతోందని విపక్ష ఎంపీలు ఆరోపించారు. తమ అభిప్రాయాలను పరిగణ లోకి తీసుకోకుండానే నివేదికను తయారు చేశారని ఆరోపించారు. అయితే వక్ఫ్ బోర్డు సవరణ చట్టంతో వక్ఫ్ బోర్డు ముస్లింలకు మరింత దూరమవుతున్నారు మజ్లిస్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ.. ఏ మతాలకు లేని ఆంక్షలు ముస్లింలకు ఎందుకు విధిస్తున్నారని ప్రశ్నించారు. రాజ్యసభలో కూడా విపక్షాల తీవ్ర నిరసనల మధ్యే %జీూజ% నివేదికను సభలో ప్రవేశపెట్టారు. కేంద్రం తీరును నిరసిస్తూ విపక్ష ఎంపీలు సభ నుంచి వాకౌట్ చేశారు. ప్రతిపక్షాల తీరుపై రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌కడ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

మరోవైపు కొత్త ఐటీ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్. బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపించారు. లోక్‌సభ సమావేశాలు మార్చి 10వ తేదీ వరకు వాయిదా పడ్డాయి. ఆరు దశాబ్దాల %ఝ% చట్టం, 1961 నాటి %ఝ% చట్టం స్థానంలో కొత్త చట్టం రాబోతోంది. కొత్త చట్టాన్ని తీసుకువస్తున్నట్లు ఆర్థికమంత్రి నిర్మల నిర్మలా సీతారామన్ ఈనెల ఒకటోతేదీ నాటి తనబడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. ఇన్‌కమ్‌ట్యాక్స్ చట్టాన్ని సరళీకరించడంలో భాగంగానే కేంద్రం కొత్త చట్టాన్ని కేంద్రం తీసుకువస్తోంది. ఈ బిల్లుకు ఇప్పటికే కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.

బడ్జెట్‌పై రాజ్యసభలో సమాధానమిచ్చారు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్. విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలపై కేంద్ర వివక్ష చూపిస్తోందని ఆరోపిస్తూ కాంగ్రెస్ ఎంపీలు సభ నుంచి వాకౌట్ చేశారు.

## హైదరాబాద్ అభివృద్ధిలో మరో మైలురాయి..

# సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్: మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు లభించనున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో మరో కొత్త మైక్రోసాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించుకోవడం మనందరికీ గర్వకారణంగా ఉందని తెలిపారు. హైదరాబాద్ జర్నీలో ఇదొక మైలురాయి అని చెప్పారు. మైక్రోసాఫ్ట్, హైదరాబాద్ మధ్య సుదీర్ఘ భాగస్వామ్యం ఉందని అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ విస్తరణలో భాగంగా నూతన భవనాన్ని ఇవాళ (గురువారం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ...

హైదరాబాద్‌లో ఏఐ సెంటర్ ఏర్పాటుకు మైక్రోసాఫ్ట్‌తో తమ ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకున్నట్లు ప్రకటించారు. మైక్రోసాఫ్ట్ ఇండియా ఇటీవలే 25 ఏళ్లు పూర్తి చేసుకుందని గుర్తుచేశారు. మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ నుంచి గ్లోబల్ ఇన్నోవేషన్, ఇంపాక్ట్ క్రియేట్ చేసిందని తెలిపారు. ఇది యువతకు మరింత సాధికారత కల్పిస్తుందని చెప్పడానికి తాను సంతోషిస్తున్నానని తెలిపారు. భవిష్యత్తు ఇక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దేనని ఉద్ఘాటించారు. ఈ భాగస్వామ్యంతో తెలంగాణ, మైక్రోసాఫ్ట్ 500 ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యను ప్రవేశపెట్టడంతో పాటు గవర్నెన్స్ అండ్ పబ్లిక్ సర్వీసెస్ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించనుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ పెట్టుబడి తమ స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేయడంతోపాటు మెంటార్షిప్, ఏఐ టూల్స్, గ్లోబల్ నెట్‌వర్క్ యాక్సెస్‌ను



చేస్తుందని అన్నారు. తమ ప్రభుత్వ సహకారంతో మైక్రోసాఫ్ట్ ఏఐ సెంటర్ ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈ కేంద్రం ఏఐ నాలెడ్జ్ హబ్ సహా క్లౌడ్ ఆధారిత ఏఐ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తుందన్నారు. తెలంగాణపై నమ్మకం ఉంచిన మైక్రోసాఫ్ట్ లీడర్ షిప్ టీమ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆవిష్కరణల పట్ల మీ నిబద్ధత మా తెలంగాణ రైజింగ్ విజన్‌కు తోడవుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు

# రుణం కట్టలేదని.. ఇంత దారుణమా..: కేటీఆర్



హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కాంగ్రెస్ ప్రభుత్వం పై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా తీవ్రస్థాయిలో కామెంట్స్ చేశారు. అన్నదాత రుణం కట్టలేదని బ్యాంక్ సిబ్బంది అతని పట్ల దారుణంగా వ్యవహరించారని.. రుణం కట్టలేదని.. ఇంత దారుణమా.. అంటూ కేటీఆర్ మండిపడ్డారు. నాటి కాంగ్రెస్ పాలనలో.. అన్నదాతలు అప్పు కట్టలేదని.. ఆడబిడ్డల పుస్తెలు లాక్కెళ్లే దుస్థితి అని.. ఇప్పుడు రైతుల ఇళ్ల దర్వాజాలు, కరెంట్ మోటర్లు, స్టార్టర్లు తీసుకెళ్లే దైన్యస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.

## కీలక చట్టం యోచనలో

# కేంద్రం!

వీసా, పాస్‌పోర్ట్ లేకుండా భారతదేశంలోకి ప్రవేశించే వారికి త్వరలో కఠినమైన శిక్షలు తప్పవు. భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించే విదేశీయులకు ఐదేళ్ల వరకు జైలు శిక్ష, రూ. 5 లక్షల వరకు జరిమానా విధించేందుకు కేంద్ర సర్కార్ సిద్ధమవుతోంది. ఇందుకోసం కఠినమైన చట్టాన్ని తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం

2లో




# మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన

మణిపూర్, ఫిబ్రవరి 13: మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు గురువారం కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మణిపూర్ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ఇటీవల తన పదవికి రాజీనామా చేసిన విషయం విధితమే. 2023, మేలో రెండు జాతుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘర్షణలో దాదాపు 250 మందికిపైగా ప్రజలు మరణించారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బీరేన్ సింగ్‌పై ఆరోపణలు వెల్లువెత్తాయి.

## కులగణనపై బీజేపీ, బీఆర్ఎస్ చిత్తశుద్ధిని చాటుకోవాలి

కులగణనపై శాసనసభలో బిల్లు చేసి కేంద్రానికి పంపిస్తామని, బీజేపీ, బీఆర్ఎస్ బలహీన వర్గాలపైన చిత్తశుద్ధి ఉంటే ఈ బిల్లుకు మద్దతివ్వాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం డీసీసీ కార్యాలయంలో మాట్లాడుతూ తెలంగాణలో 56 శాతం బీసీలు ఉన్నారని, 46 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి చట్టబద్ధత కల్పించనున్నట్లు తెలిపారు. దీనిని

2లో



# పదో తరగతి విద్యార్థులకు అలర్ట్.




హైదరాబాద్, ఫిబ్రవరి 13: తెలంగాణ రాష్ట్రంలో 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి వార్షిక పరీక్షల్లో కీలక మార్పు తీసుకురానున్నారు. అదేంటంటే.. పబ్లిక్ పరీక్షల్లో ఓఎంఆర్ పత్రంలో వివరాలను నింపడం నుంచి తదితర అంశాలను కొత్తగా చేర్చనున్నారు. దీనిపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షల్లోనే నమూనా ఓఎంఆర్ పత్రాలను అందించాలని పాఠశాల విద్యాశాఖ భావిస్తోంది. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రీ ఫైనల్ పరీక్షలు మార్చి 6 నుంచి మార్చి 15వ తేదీ వరకు నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఈ పరీక్షల్లో టెన్త్ విద్యార్థులందరికీ ఓఎంఆర్ పత్రాలను అందించనున్నారు. విద్యార్థులకు అందించే ఈ ఓఎమ్ఆర్ పత్రాల్లో ప్రతి విద్యార్థి తనకు ఇచ్చిన ఆన్సర్ బుక్‌లెట్ సంఖ్యను రాయాల్సి ఉంటుంది. అలాగే దానిపై సంతకం కూడా చేయాలి. విద్యార్థికి సంబంధించిన ఇతర వివరాలు

2లో

# జాతిపితకు అవమానం.

మన దేశంలో చలామణిలో ఉన్న ప్రతి కరెన్సీ నోటుపై మహాత్మా గాంధీ ఫోటో ఉంటుంది. ఆయన మన జాతి పిత, స్వాతంత్ర్య సమరయోధుడని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. దేశానికి స్వతంత్రం తెచ్చేందుకు అహింసా మార్గంలో వెళ్లి బ్రిటిష్ వారిని ఈ దేశం వదిలి వెళ్లేలా చేసిన గొప్ప నాయకుడు.

2లో




## హైడ్రాపై దుష్ప్రచారం చేస్తే

# చర్యలు..

హైదరాబాద్ సిటీ: నగరం, శివారు ప్రాంతాల్లో జరుగుతున్న కూల్చివేతలన్నింటితో హైడ్రాకు సంబంధం లేదని కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. బుధవారం మూసీ నది వెంట జరిగిన కూల్చివేతలు హైడ్రా చేపట్టినట్టు దుష్ప్రచారం చేశారని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మూసీతో హైడ్రాకు సంబంధం లేదని, ఉద్దేశపూర్వకంగా హైడ్రాపై దుష్ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కూల్చివేతలు ఏ విభాగం చేపట్టిందనే దానిపై స్పష్టత తీసుకున్నాక ప్రచారం/ప్రచురణ చేయాలని రంగనాథ్ కోరారు.

# కీలక చట్టం యోచనలో కేంద్రం!

సన్నాహాలు చేస్తోంది. ఈ బిల్లును పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్లు సమాచారం. ది ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ 2025 చట్టాన్ని తీసుకు వచ్చేందుకు కేంద్ర సర్కార్ కసరత్తు పూర్తి చేసినట్లు తెలుస్తోంది.జాతీయ భద్రత, సార్వభౌమత్వానికి ముప్పు ఉందని పేర్కొంటూ ఒక విదేశీ పౌరుడు భారతదేశంలోకి ప్రవేశించడాన్ని నిరోధించడం ఇదే మొదటిసారి. ఇది మాత్రమే కాదు, ఒక విదేశీయుడికి మరొక దేశంతో ప్రత్యేక సంబంధం ఉంటే, అతను భారతదేశంలోకి ప్రవేశించకుండా నిషేధించవచ్చు. కొత్త చట్టం ప్రకారం, ఇమ్మిగ్రేషన్ అధికారిదే తుది నిర్ణయం. ఆయన తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉండాల్సిందే. దీనికి ముందు కూడా, విదేశీ పౌరులు ప్రవేశించకుండా నిరోధించారు. కానీ ఇది ఏ చట్టం, ఏ నియమంలో స్పష్టంగా ప్రస్తావించలేదు. ఇప్పుడు ఈ నిబంధన చట్టంగా అమలులోకి వచ్చే అవకాశం ఉంది. ఇది వలస ప్రక్రియను మరింత కఠినతరం చేస్తుందని భావిస్తున్నారు. ఒక విదేశీయుడు నకిలీ పత్రాలను ఉపయోగించి భారతదేశంలోకి ప్రవేశిస్తే, అతన్ని దేశం నుండి బహిష్కరించడమే కాకుండా, రెండు సంవత్సరాల నుంచి ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. అంతేకాదు అదనంగా, రూ. లక్ష నుండి రూ. 10 లక్షల వరకు జరిమానా కూడా విధించవచ్చు. ప్రస్తుతం, వలసలు అడ్డుకునేందుకు విదేశీయులకు సంబంధించి నాలుగు ప్రత్యేక చట్టాలు అమలులో ఉన్నాయి. వీటిని కొత్త సమగ్ర చట్టంలో చేర్చాలని యోచిస్తున్నారు. ఈ కొత్త నియమాలు 'ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ యాక్ట్, 2025' కింద వస్తాయి. దీని కింద, పాత చట్టాలను విలీనం చేయడం జరుగుతుంది. విదేశీయుల చట్టం, 1946, పాస్‌పోర్ట్ చట్టం, 1920, విదేశీయుల రిజిస్ట్రేషన్ చట్టం, 1939 మరియు ఇమ్మిగ్రేషన్ (కెరీర్ లయబిలిటీ) చట్టం, 2000. కొత్త చట్టం అమలు తర్వాత, ఈ నాలుగు పాత చట్టాలను సమగ్ర చట్టాన్ని రూపొందించడానికి సవరిస్తారు. తద్వారా విదేశీ పౌరుల పర్యవేక్షణ మరియు దేశ భద్రతను బలోపేతం చేయవచ్చు. ప్రస్తుతం భారతదేశంలోకి అక్రమంగా ప్రవేశించే వారికి గరిష్టంగా ఐదేళ్ల జైలు శిక్ష, జరిమానా విధిస్తున్నారు. ఒక వ్యక్తి నకిలీ పాస్‌పోర్ట్‌తో భారతదేశానికి వస్తే, అతనికి గరిష్టంగా ఎనిమిది సంవత్సరాల జైలు శిక్ష, రూ. 50,000 వరకు జరిమానా విధించడం జరుగుతుంది.కొత్త చట్టం ప్రకారం, ఉన్నత విద్య కోసం భారతదేశంలోని ఏదైనా విశ్వవిద్యాలయంలో ప్రవేశం పొందే ఏ విదేశీ విద్యార్థి అయినా వారి సమాచారాన్ని విదేశీయుల నమోదు అధికారులకు అందించాల్సి ఉంటుంది. అలాగే, విదేశీ పౌరులకు వసతి అందుబాటులో ఉన్న ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్‌లు, వైద్య సంస్థలకు కూడా ఈ నిబంధన వర్తిస్తుంది. అయితే ఒక విదేశీయుడు నిర్దేశించిన వీసా వ్యవధికి మించి భారతదేశంలో ఉండిపోతే, వీసా నియమాలను ఉల్లంఘిస్తే లేదా ఏదైనా నిషేధిత ప్రాంతాన్ని సందర్శిస్తే, వారికి మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష లేదా రూ. 3 లక్షల వరకు జరిమానా కొన్ని సందర్భాల్లో రెండూ అనుభవించాల్సి ఉంటుంది.ఒక విదేశీ పౌరుడికి చెల్లుబాటు అయ్యే వీసా లేదా పాస్‌పోర్ట్ లేకపోతే, అతన్ని భారతదేశానికి తీసుకువచ్చే వ్యక్తి కూడా బాధ్యత వహించాల్సి ఉంటుంది. అలాంటి వ్యక్తిపై ఇమ్మిగ్రేషన్ అధికారులు రూ.5 లక్షల వరకు జరిమానా విధించవచ్చు. ప్రతిపాదిత బిల్లు ప్రకారం, ఏ విదేశీ పౌరుడైనా భారతదేశంలోకి ప్రవేశించడాన్ని నిషేధించడానికి, భారతదేశం విడిచి వెళ్లమని ఆదేశించడానికి, ఒక నిర్దిష్ట ప్రాంతంలోకి ప్రవేశించకుండా నిరోధించడానికి, అతని బయోమెట్రిక్ డేటాను నమోదు చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఉంటుంది. ఈ కొత్త చట్టంతో, భారతదేశ సరిహద్దుల భద్రతను మరింత బలోపేతం చేయవచ్చు. అక్రమంగా ప్రవేశించేవారిపై కఠిన చర్యలు తీసుకోవడం వల్ల దేశంలో భద్రతా వ్యవస్థ మరింత ప్రభావవంతంగా మారుతుంది. వీసా నిబంధనలను ఉల్లంఘించే వారిని అరికట్టవచ్చు.

# జాతిపితకు అవమానం.

అలాంటి గొప్ప వ్యక్తిని గౌరవించడం కోసం మన దేశ కరెన్సీ నోట్లపై ఆయన ఫొటోను ముద్రించడం జరుగుతోంది. అయితే.. తాజాగా ఓ దేశంలో ఏకంగా బీర్లపై గాంధీ తాత ఫొటో, పేరు, ఆయన సంతకం ముద్రించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.ఆ వీడియోలో రీవోర్ట్స్ హాజీ ఐపీఏ పేరుతో బీరు టిన్స్ కనిపిస్తున్నాయి. దానిపై మహాత్మా గాంధీ ఫొటో, మహాత్మా జీ, ఆయన సంతకం ముద్రించి ఉన్నాయి. దీనిపై భారతీయులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గొప్ప నాయకుడిని అవమానించేలా ఆయన ఫొటోను బీర్లపై ముద్రించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. గాంధీ తాత మద్యపానం నిషేధించాలని కోరిన వ్యక్తి. జీవితం మొత్తం శాఖాహారిగా, మద్యపానం ముట్టని వ్యక్తిగా ఉన్న ఆయన ఫొటోను ఎలా బీర్ టిన్స్‌పై ముద్రిస్తారంటూ నెటిజన్లు సైతం ఈ వీడియోపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా, ఈ బీర్లు రష్య దేశానికి చెందినవిగా తెలుస్తోంది. 2018లో ఈ %ఖూూ%-శైలి బీర్ ఫిఫా వరల్డ్ కప్ క్వార్టర్-ఫైనల్స్‌లో ఈ బీర్ హైలెట్‌గా నిలిచింది. రష్యాలోని నిజ్నీ నొవ్‌గోరోడ్‌లోని ఒక బార్‌లో ఫుట్‌బాల్ అభిమానులు భారత స్వాతంత్ర్య సమరయోధుడి పేరు పెట్టబడిన బీరు తాగడం ద్వారా అది సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ బ్రేవరీ గాంధీకి అంకితం చేయబడిన టిన్స్‌ను మాత్రమే కాకుండా ఇతర ప్రముఖ నాయకుల పేర్లు, ఫొటోలు ముద్రించిన బీర్ల టిన్స్‌ను కూడా విక్రయిస్తోంది. మదర్ థెరిసా, నెల్సన్ మండేలా, మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ పేర్లతో కూడిన బీర్లను కూడా రివోర్ట్ ఉత్పత్తి చేసినట్లు సమాచారం. అయితే మహాత్మా గాంధీ ఫొటోతో ఉన్న బీర్లు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడం ఇదే తొలిసారి కాదు. పదేళ్ల క్రితం ఓ యూఎస్ కంపెనీ కూడా గాంధీ ఫొటోను బీర్ బాటిల్‌పై ముద్రించింది. ఈ అంశంపై హైదరాబాద్ కోర్టులో పిటిషన్ దాఖలు కావడంతో కంపెనీ క్షమాపణలు చెప్పింది.

## మైక్రోసాఫ్ట్ మరో కొత్త క్యాంపస్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి






నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : ప్రముఖ దిగ్గజ ఐటీ కంపెనీ మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ గచ్చిబౌలిలో ఏర్పాటు చేసిన కొత్త క్యాంపస్‌ను సీఎం రేవంత్‌రెడ్డి గురువారం మంత్రి శ్రీధర్‌బాబు, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, మైక్రోసాఫ్ట్ ఇండియా డెవలప్‌మెంట్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ కుమార్,పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం, మైక్రోసాఫ్ట్‌కు రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య కీలక ఒప్పందం కుదిరింది. ఒప్పందంలో భాగంగా ప్రభుత్వ భాగస్వామ్యంతో ఏఐ సిటీలో మైక్రోసాఫ్ట్ సరికొత్త ఏఐ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నది. ఏఐ రంగంలో కొత్తగా రూ.15వేల కోట్లు పెట్టుబడులు పెట్టనున్నట్లు మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. అలాగే రాష్ట్రంలో 1.2లక్షల మందికి ఏఐలో శిక్షణ ఇచ్చేందుకు మూడు కొత్త కార్యక్రమాలను ప్రారంభించనున్నది.అడ్వాంటేజ్ తెలంగాణ కార్యక్రమం కింద రాష్ట్రంలోని 500 ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ కోర్సును పరిచయం చేసేందుకు మైక్రోసాఫ్ట్ ఏఐ ఫౌండేషన్స్ అకాడమీ ప్రారంభించనున్నది. దాంతో దాదాపు 50వేల మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తుంది. ఏఐ ఇండస్ట్రీ ప్రో పేరుతో మరో కార్యక్రమాన్ని చేపడుతుంది. 20వేల మంది నిపుణులకు నైపుణ్యాభివృద్ధి కోసం శిక్షన ఇస్తుంది. ఏఐ-సీఓఈని ఏర్పాటు చేసి ఏఐ గవర్న్ ఇనిషియేటివ్ పేరుతో 50వేల మంది అధికారులకు ఏఐ, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ ప్రొడక్టివిటీ తదితర కీలక రంగాల్లో శిక్షణ ఇవ్వనున్నది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అభివృద్ధితో పాటు రాష్ట్రంలో హైపర్ స్కేల్ ఏఐ డేటా సెంటర్లలో పెట్టుబడులు రెట్టింపు చేస్తామని ప్రకటించింది.ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ మైక్రోసాఫ్ట్‌కు ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్‌కు మధ్య విడదీయలేని సుదీర్ఘ అనుబంధం ఉందన్నారు. హైదరాబాద్‌లో కొత్త ఫెసిలిటీని ప్రారంభించడం మనందరికీ గర్వకారణమన్నారు. హైదరాబాద్‌తో కలిసి చేస్తున్న ప్రయాణంలో ఇదొక మైలురాయిగా నిలుస్తుందన్నారు. హైదరాబాద్ నేడు ప్రపంచంలోనే టెక్నాలజీ పవర్ హౌస్‌గా, సరికొత్త ఆవిష్కరణలకు, ప్రపంచ ప్రతిభను ఆకర్షించే నగరంగా మారిందన్నారు. మైక్రోసాఫ్ట్ భాగస్వామ్యంతో భవిష్యత్తు మరింత ఉన్నతంగా ఉంటుందని.. తెలంగాణపై నమ్మకం ఉంచిన మైక్రోసాఫ్ట్ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. మైక్రోసాఫ్ట్ నిబద్ధత తెలంగాణ రైజింగ్ విజన్‌కు తోడవుతుందన్నారు.ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏఐ సెంటర్ ఏర్పాటుకు మైక్రోసాఫ్ట్ ప్రతినిధులతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు అలర్ట్.

కూడా అందులో ముందుగానే ముద్రించి ఉంటాయి. వాటిని విద్యార్థులు సరిచూసుకోవాలి. వివరాల్లో తప్పులున్నా.. ఆ ఓఎంఆర్ తనది కాకపోయినా.. విద్యార్థులు వెంటనే ఇన్విజిలేటర్‌కు చెప్పాల్సి ఉంటుంది. అలాగే వారిచ్చే ఇతర నామినల్ రోల్ పత్రంలో సరైన వివరాలను రాయాల్సి ఉంటుంది.

ఇక ఈ పరీక్షలు ముగిసిన తర్వాత మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. పరీక్షల్లో ప్రతిరోజూ ఓఎంఆర్ పత్రాలను విద్యార్థులకు అందిస్తారు. నేరుగా పబ్లిక్ పరీక్షల్లో ఓఎంఆర్ పత్రాలను ఇవ్వడం వల్ల విద్యార్థులు అయోమయానికి గురయ్యే అవకాశం ఉంది. అందువల్ల కొందరు విద్యార్థులు తప్పులు చేసే అవకాశం ఉంది. మరికొందరికి సమయం వృథా అయ్యే ఛాన్స్ ఉంది. దీన్ని నివారించేందుకు ప్రీ ఫైనల్ పరీక్షల్లో నమూనా ఓఎంఆర్ పత్రాలను ఇవ్వాలని పాఠశాల విద్యాశాఖ భావిస్తోంది. దీనివల్ల విద్యార్థులకు కొంత సాధన అవుతుందని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు ఈవీ నరసింహారెడ్డి పేర్కొన్నారు. అలాగే గత ఏడాది వరకు 4 పేజీల మెయిన్ బుక్‌లెట్ తొలుత జారీ చేసి.. అది సరిపోకపోతే అదనపు షీట్లను ఇచ్చేవారు. దీంతో అదనపు షీట్ల సంఖ్యను కూడా ఓఎంఆర్ పత్రంపై రాసేవారు. అయితే ఈసారి మాత్రం ఇంటర్మీడియట్ తరహాలో 24 పేజీల బుక్‌లెట్‌ను పదో తరగతి విద్యార్థులకు కూడా ఇస్తున్నారు. దీనివల్ల బుక్‌లెట్‌పై అదనపు పత్రాల సంఖ్య రాయవల్సిన అవసరం ఉండదు. ఇలాంటి మార్పులన్నింటి దృష్ట్యా ప్రీ ఫైనల్ పరీక్షల్లో నమూనా ఓఎంఆర్ పత్రాలను అందించాలని విద్యాశాఖ భావిస్తుంది.

# కులగణనపై బీజేపీ, బీఆర్ఎస్ చిత్తశుద్ధిని చాటుకోవాలి

అడ్డుకోవడానికి ప్రభుత్వం చెప్పే లెక్కలు తప్పని, బలహీన వర్గాలను అవమానించే విధంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. కులగణనలో తెలంగాణ రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఇంటికి ఒక ప్రభుత్వ ఉద్యోగిని పంపి కోటి 15 లక్షల కుటుంబాలకు సర్వే చేయగా కోటి 12 లక్షల కుటుంబాలు తమ సమాచారాన్ని స్వచ్ఛందంగా ఇచ్చాయన్నారు. సర్వేకు స్పందించని దాదాపు 3.1 శాతంలో కొంత మంది తమ సమాచారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్త చేశారని, వారికి మళ్లీ అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఫిబ్రవరి 16 నుంచి 28వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే సర్వేను సమాచారం ఇవ్వని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. కొంతమంది బీఆర్ఎస్ నేతలు దీనిని రీ సర్వే అంటున్నారనీ, ఇది రీ సర్వే కాదు.. ఎవరైతే సర్వేలో మిస్సయ్యారో, సర్వేలో సమాచారం ఇవ్వలేదో వారికి మరో అవకాశం ఇస్తున్నామన్నారు. మార్చి మొదటి వారంలో కేబినెట్ సమావేశం ఏర్పాటు చేసి, తర్వాత ప్రత్యేక శాసనసభ సమావేశాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. 42 శాతం స్థానిక సంస్థల్లో, విద్యా, ఉపాధి అవకాశాల్లో బలహీన వర్గాలకు రిజర్వేషన్లు ఇవ్వాలని సంకల్పంతో చట్టబద్ధత తెచ్చే కార్యాచరణ తీసుకున్నామన్నారు. దీనికి అందరూ సహకరించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో చేపట్టిన సమగ్రకుటుంబ సర్వేకు చట్టబద్ధత లేదని, ఆ సర్వే నివేదికను కేబినెట్‌లో, శాసన సభలో పెట్టలేదని విమర్శించారు. కులగణనపై బీఆర్ఎస్‌కు చిత్తశుద్ధి ఉంటే ఇప్పుడు ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రజలందరికీ పార్టీ తరపున విజ్ఞప్తి చేయాలన్నారు. బీజేపీకి వారికి జనాభాకి అనుగుణంగా బీసీ, ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేదని, బండి సంజయ్‌కి చేతనైతే కులగణనను దేశవ్యాప్తంగా చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ప్రక్రియ దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధంగా శాసనసభలో సభ అభిప్రాయంతో పాటు తీర్మానాన్ని ప్రవేశపెడతామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడడం వల్ల కేంద్రం నుంచి నిధులు రావని, ఆ నిధులను రాష్ట్ర ప్రభుత్వం భరించి గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు కలగకుండా చూస్తామని తెలిపారు. సమావేశంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి పద్మకర్‌రెడ్డి, ఎండీ తాజ్, వైద్యుల అంజన్‌కుమార్, సిరాజ్ హుస్సేన్, పులి ఆంజనేయులుగౌడ్, గడ్డం విలాస్‌రెడ్డి, ఆకారపు భాస్కర్‌రెడ్డి, ముత్యం శంకర్, బుచ్చిరెడ్డి, మాచర్ల ప్రసాద్, సరిల్ల ప్రసాద్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

% నమస్తే హైదరాబాద్( శేరిలింగంపల్లి న్యూస్ ) బి ఆర్ఎస్ పార్టీ డైరీ, క్యాలెండర్ ల ఆవిష్కరణ కార్యక్రమాన్ని గురువారం చందానగర్ పార్టీ సీనియర్ నాయకులు పారునంది శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హఫీజ్ పేట్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వాళ్ళ హరీష్ ముఖ్య అతిదిగా హాజరై డైరీ తో పాటు క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందన్నారు. ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ అప్పుడు ఇప్పుడు ఎప్పుడు అందుబాటులో ఉంటుందని, పార్టీ కార్యకర్తలు నాయకులు పదేళ్లకి అండగా నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బాబు మోహన్ మల్లేష్

ఎండి సలీం, పి వై రమేష్, జనార్ధన్ గౌడ్ మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, డి యాదగిర, వంశీ కృష్ణారావు, రంగారావు మహేష్ బాబు, కృష్ణారావ ,ఉమామహేశ్వరరావు, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం


పోచారం ఫిబ్రవరి 13(నమస్తే హైదరాబాద్)
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలం, పోచారం మున్సిపల్ పరిధిలో శుక్రవారం (14.02.25) పోచారం ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం మధ్యాహ్నం1500 నుండి 1630 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, ఆర్ జి కే బ్లాక్, ఆర్ ఎన్ ఆర్ హైట్స్, మయూరి డెవల్పర్స్, సాయి నగర్, ఎమ్మరాల్డ్ హైట్స్, సూర్య నగర్. విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

# మృతి చెందిన జిగిరి రాములు మృతదేహానికి నివాళులర్పించి ఆర్థిక సాయం అందజేత



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో దేవరుప్పుల మండలంలోని బంజారా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిగిరి రాములు గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, మృతి చెందిన జిగిరి రాములు ఇంటి దగ్గరికి వెళ్లి ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవర వీరస్వామి, ఎస్టీ సెల్ యూత్ అధ్యక్షుడు గుగులోతు నరేందర్, మేడం గుజ్జుల రమేష్, కౌడ ఉప్పలయ్య, జి గారి మల్లయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, బిసి సెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్, బోనగిరి యాక స్వామి, రెడ్డి రాజుల రమేష్, జాకీర్, కాడబోయిన వెంకన్న, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# నూతన వధూవరును ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్): దేవరుప్పుల మండలం కడవెండి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ మండల పార్టీ అధికార ప్రతినిధి సుడిగేల హనుమంతు, అన్న వెంకటయ్య రాజమ్మ ల కూతురు రమ్య నాగరాజు యాదవ్ వివాహం గురువారం పనిగిరి ఆనంద్ గార్డెన్స్ లో అంగరంగ వైభవంగా ఘనంగా జరిగింది, ఈ వివాహానికి హాజరై నూతన వధూవరులను అక్షంతలతో ఆశీర్వదించిన మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బస్వమల్లేశం,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతరవి, సీనియర్ నాయకులు తోటకూరి కిష్టయ్య,జక్కుల కుమార్,చంద్ర ప్రకాష్,మహేష్, అనిల్,క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు

# రఘునాథపురంలో వ్యక్తి ఆత్మహత్య

## ఫిట్స్ ఆర్థిక ఇబ్బందులే కారణం



నమస్తే హైదరాబాద్ : రాజపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన బిట్ల పవన్(25) అనే వ్యక్తి గురువారం ఉదయం ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తండ్రి బిట్ల రమేష్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ప్రకారం పోలీసులు వివరాలు తెలిపారు. బిట్ల రమేష్ పెద్ద కుమారుడు బిట్ల పవన్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో గదిలోని ఫ్యానుకు లుంగీ తో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. పవన్ కు ఫిట్స్ ఉన్న కారణంతో పాటు కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నందువల్ల ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పారు. బిట్ల రమేష్ పద్మ దంపతులకు పవన్ పెద్ద కుమారుడు కాగా చిన్న కుమారుడు నిఖిల్ ఉన్నారు. బిట్ల రమేష్ చిరు హోటల్ వ్యాపారంతో జీవనం కొనసాగిస్తున్నాడు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి పంపి కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సరోజినీ నాయుడు జయంతి వేడుకలు





నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : స్వాతంత్ర్యసమర యోధులను ఆదర్శంగా తీసుకొని దేశానికి సేవ చేయాల్సిన సామాజిక బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ అన్నారు.గురువారం స్వాతంత్ర సమర యోధురాలు సరోజినీ నాయుడు జయంతి వేడుకలు కొండాపూర్ డివిజన్ పరిధిలోని మాదాపూర్ లోని ప్రభుత్వ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై సరోజినాయుడు చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరోజిని 1879 ఫిబ్రవరి 13న హైదరాబాద్‌లోని ఒక బెంగాలీ కుటుంబంలో జన్మించారు. చివరికి బ్రిటిష్ వారి నుండి భారతదేశాన్ని విముక్తి చేయడానికి భారత జాతీయ కాంగ్రెస్ ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు. నేటి మహిళా నాయకురాళ్ళు ఆవిడ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని, మహిళా సంపూర్ణ అక్షరాస్యతకు, ఇంటా, బయటా మహిళల భద్రతకు, సంక్షేమానికి, సంపూర్ణ మహిళా సాధికారతకు కృషి చేయడమే ఆమెకు మనమిచ్చే నిజమైన నివాళులు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆంగ్ల అధ్యాపకులు సుబ్బలక్ష్మి, ఆర్. మంగ, మాధురి, మధుసూదన్ రెడ్డి తదితర అధ్యాపకులు, విద్యార్థులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కారుపోతుల శ్రీనివాస్ భాగ్యలక్ష్మి దంపతుల కుమార్తె శృతి సాయిల వివాహం జనగామ జిల్లా కేంద్రంలోని ఎన్ఎంఆర్ గార్డెన్ లో జరుగగా ఆ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను అక్షంతలతో ఆశీర్వదించిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్. వారి వెంట నియోజకవర్గం యూత్ ఉపాధ్యక్షుడు ఉప్పుల సాయి ప్రకాష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుకూరి నర్సయ్య,కారుపోతుల మహేందర్,గోడిశాల శ్రీను,కారుపోతుల యాకస్వామి,కారుపోతుల నరేష్,ఆకుల సంతోష్,కారుపోతుల మహేష్,దుంపల గణేష్,కారుపోతుల సురేష్,కారుపోతుల అశోక్,బోనగిరి చరణ్,పల్లమ్ వెంకటేష్,తదితరులున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి నీ కలిసిన మాదిగ జేఏసీ చైర్మన్ పిడమర్తి రవి మరియు ప్రజా సంఘాల నాయకులు



హనుమకొండ ఫిబ్రవరి 13 (నమస్తే హైదరాబాద్) :
గురువారం ఉదయం 11 గంటలకు మాదిగ జేఏసీ చైర్మన్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో రెండు రాష్ట్రాల మాదిగ కుల సంఘ నాయకులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కలిసి పలు అంశాలు పైన మాట్లాడడం జరిగింది మరియు మాదిగలకు 9%రిజర్వేషన్ ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని ముఖ్యమంత్రి ఎం హెచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ కృతజ్ఞతలు తెలుపడం జరిగింది.

మాదిగల పక్షపాతిగా నిలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ అన్నారు.

30 ఏళ్ల ఎస్సీ వర్గీకరణ పోరాటంలో మాదిగ ఉద్యమకారుల పైన ఉన్న కేసులను ఎత్తివేయాలి.మాదిగ అమరవీరుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలి.

వర్గీకరణ ఉద్యమంలో పాల్గొన్న మాదిగ నాయకులను ఉద్యమకాలుగా గుర్తించాలి. వారికి 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలి ఇందిరమ్మ ఇల్లు మరియు డబుల్ బెడ్ రూమ్ లో మాదిగ ఉద్యమకారులకు అవకాశం కల్పించాలి.

ప్రైవేటు రంగాల్లో మాదిగలకు రిజర్వేషన్ కల్పించాలి

మాదిగలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలి.

మాదిగ అమరవీరుల క్నుంబాలకు కుటుంబంలో ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.ఈ కార్యక్రమంలో తెలంగాణ%ఉ%ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా సంఘాల నాయకులు పేరపోగు వెంకటేశ్వర్లు మాదిగ ఉసురుపాటి బ్రమ్మయ్య డా"మల్లేశం నంద్రు నరసింహ రావు చంద్రశేఖర్ ,బచ్చలకుర బాల్ రాజ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# కులగనన రీ సర్వే ని స్వాగతిస్తున్నాం

## బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్

నమస్తే హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో కొద్ది రోజుల క్రితం చేసిన కుల గణనలో బీసీల లెక్కలు తక్కువగా చూపించడాన్ని బీసీ లందరూ ముక్తకంఠంతో వ్యతిరేకించాం అని మిర్యాలగూడలో బీసీ యువజన సంఘం సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ బీసీల లెక్కలు తప్పుగా చూపించి బీసీలను మనోవేదనకు కాంగ్రెస్ ప్రభుత్వం గురిచేసిందని ఆయన అన్నారు జనాభాలో అత్యధికంగా ఉన్నది బీసీలే అని ఆనాడు గత ప్రభుత్వం చెప్పిన కూడా గత ప్రభుత్వం కంటే తక్కువ లెక్కలు చూపించి బీసీలను కించపరిచిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా బీసీలందరూ పెద్ద ఎత్తున ఉద్యమం చేయడం వలన ప్రభుత్వం దిగొచ్చి తెలంగాణలో కులగనన రీ సర్వే ప్రారంభానికి పూనుకుందని ఆయన అన్నారు బీసీ రిజర్వేషన్లు తగ్గించే కుట్రలో భాగంగానే బీసీ ల లెక్కలు తప్పుగా చూపించారని ఆయన హెచ్చరించారు బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత చేయాలని ఆయన కోరారు పార్టీపరంగా ఇస్తామంటే ఒప్పుకునేది లేదు అని ఆయన అన్నారు ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించి స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు ఈనెల 16 నుండి 28 వరకు రి సర్వే ప్రతి ఒక్కరు కుటుంబంలో పూర్తి లెక్కలు చెప్పి బీసీ జనాభా. ప్రకారం రిజర్వేషన్లు సాధించుకునే అవకాశం ఉంటుంది కాబట్టి ప్రతి బీసీ సోదరుడు కులగణలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో మురళి యాదవ్, సిద్ధం రాజు, గంగాధర్, నరేష్,, హరి తదితరులు పాల్గొన్నారు

## మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

### ఇంకా అబద్దాల తోనే కాలం వెల్లదీస్తుంది
### ఎవ్వరు భయపడకండి మీకు ఏ కష్టం వచ్చినా నేనున్నా
### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





తొర్రూర్ (నమస్తే హైదరాబాద్): మహబూబాబాద్ జిల్లా తొర్రురు మండల కేంద్రంలో శ్రీనివాస గార్డెన్లో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సందర్భంగా మాట్లాడుతూ..

ప్రతీ ఒక్క కార్యకర్త ధైర్యంగా ముందుకు వెళ్ళాలి రానున్న స్థానిక ఎన్నికల్లో మనదే విజయం.ఎవ్వరు బయపడకండి మీకు ఏ కష్టం వచ్చిన నేనున్నా,

మహిళలను మోసం చేసి ఓట్లేసుకున్న వారిని ప్రశ్నించండి ఎన్ని కేసులు పెట్టిన భయపడే ప్రసక్తే లేదు,

కర్నాలకు కనీసం సాగు నీళ్లు అందియలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉంది.కర్నాల బ్రిడ్జి ఎందుకు ఆగిపోయింది, తొర్రురు లో 100 పడకల ఆసుపత్రి ఎటు పోయింది కెసిఆర్ కిట్టు, న్యూట్రిషియాన్ కిట్టు ఎటు పోయింది, మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా అబద్ధాలతోనే కాలం వెలదీస్తుంది.

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ లు, ఎంపీటీసీలు, జడ్పిటిసి స్థానాలు ఆరు మండలాల్లో మన పార్టీ గెలవబోతున్నది.

ఎన్నికల్లో పంచిన గ్యారెంటీ కార్డులు ఎటు పోయినాయి. 420 హామీలు మీకు 420 కింద పోయినట్టేనా.

స్థానిక ఎన్నికలు వస్తున్నాయని గ్రామ సభలు పెట్టి గ్రామాల్లో అలుజడలు సృష్టిస్తున్నారు.

ఇన్ని రోజులు చేసినా సర్వేలు. ఉత్తువైన ఇదేనా ప్రజాపాలన, కనీసం రైతులకు నీళ్లు ఇచ్చే దిక్కు లేదు ఇ ప్రభుత్వానికి స్థానిక ఎన్నికలు ఉన్నాయనే ఈ ప్రభుత్వం మళ్ళీ ప్రజలను పక్క దారి పట్టిస్తుంది.

ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారు ఈ స్థానిక ఎలక్షన్ లో ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పటం ఖాయం.

ఇప్పుడు స్థానిక ఎలక్షన్లు ఉన్నాయని లీడర్ లకు గాళం వేసి జాయినింగ్ చేస్తున్నారు.

తన పాలనా కాలంలో వెంబడి తిరిగిన వారు ఇప్పుడు ప్రత్యర్థులుగా మారిపోయారని విమర్శించారు.

కార్యకర్తలకు ధైర్యం చెప్పేందుకు తిరుగుతున్నానని, పార్టీ శ్రేణులు ధైర్యంగా ఉండాలని, సంకల్పాన్ని కోల్పోవద్దని పిలుపునిచ్చారు.


ప్రస్తుత ప్రభుత్వ విధానాలను తీవ్రంగా విమర్శిస్తూ, గత 14 నెలల్లో అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని ఆరోపించారు.

కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా నీటిని అందించడం, 24 గంటల విద్యుత్ సరఫరా, రైతుల నుంచి ఉత్పత్తులను కొనుగోలు చేయడం వంటి అంశాలను హైలైట్ చేశారు.కాంగ్రెస్ కుప్పకూలిపోతోంది, ఒక్క పని కూడా చేయడం లేదు" అంటూ మండిపడ్డారు.

సర్పంచ్‌లకు బిల్లులు విడుదల చేయడం లేదని, వారికి ఎదురవుతున్న ఇబ్బందులను ప్రభుత్వం పరిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు. మీ బిల్లులు క్లియర్ చేయడం నా బాధ్యత అంటూ హామీ ఇచ్చారు.ప్రభుత్వంలో అసమ్మతిపెరుగుతోందని, 25 మంది ఎమ్మెల్యేలు ఒకటయ్యారని, ఇది కూలిపోడానికి మొదటి సంకేతమని అభిప్రాయపడ్డారు. రాబోయే ఎన్నికల్లో తమ పార్టీయే విజయం సాధిస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## బూరుగుపల్లి పైలెట్ గ్రామంలో లబ్ధిదారులుగా అనర్హులు

### అర్హులకు మొండి చేయి చూపిన అధికారులు



నమస్తే హైదరాబాద్ : రాజపేట మండలంలో బూరుగుపల్లి గ్రామాన్ని పైలట్ గ్రామముగా ఎంపిక చేసి గత నెల 26వ తేదీన నాలుగు పథకాల లబ్ధిదారుల ఎంపిక చేశారు. రైతు భరోసా 387, ఆత్మీయ భరోసా 17, రేషన్ కార్డులు 67, ఇందిరమ్మ ఇల్లు 47 మందికి ఎంపిక చేసి నియామక పత్రాలు అందజేశారు. కాగా కొందరు రైతులు తమను ఎంపీక చేయలేదన్నారు. ఆత్మీయ భరోసా విషయంలో కూడా అదే జరిగింది. రేషన్ కార్డులు కూడా అర్హులైన కొందరికి మంజూరు కాలేదన్నారు. ఇందిరమ్మ ఇల్లు తమను ఎంపిక చేయలేదని కొందరు తెలుపగా నాలుగు పథకాలపై మంజూరి కాని వారు దరఖాస్తులు చేసుకున్నారు. అంతేకాకుండా నాలుగు పథకాల లబ్ధిదారుల ఎంపికలో అనర్హులు ఉన్నారని విమర్శలు రావడంతో నాలుగు పథకాలలో లబ్ధిదారులలో ప్రక్షాళన మొదలుపెట్టారు. లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలు అందజేసే సమయంలో కూడా ప్రజల నుండి విమర్శలు రావడంతో కొందరికి ధ్రువీకరణ పత్రాలు కూడా ఇవ్వలేదు. ఇప్పటివరకు కొత్త రేషన్ కార్డులకు బియ్యం పంపిణీ జరగలేదు. రైతు భరోసా కోసం పలువురు రైతులు దరఖాస్తులు చేసుకున్నారు. ఆత్మీయ భరోసా విషయంలో కూడా అక్రమాలు చోటు చేసుకున్నాయని ప్రజలు తెలియజేశారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరి కోసం ధనవంతులు, బిల్డింగులు ఉన్నవారు గుడిసెల వద్ద ఫోటోలు దిగి దరఖాస్తు చేసుకొని పథకాన్ని మంజూరు చేసుకున్నారు. ఇలా నాలుగు పథకాలలో నిజమైన వారికి ప్రభుత్వ పథకాలు మంజూరి కాక అధికారుల నిర్లక్ష్యం వల్ల మొండి చేయి చూపినట్లయింది. బూరుగుపల్లి గ్రామంలో నాలుగు పథకాల విషయంలో పూర్తిస్థాయిలో ప్రత్యేక అధికారితో విచారణ జరిపితే అనేక పొరపాట్లు బయటపడతాయి. అర్హులకు పథకాలు దక్కుతాయి. లేకపోతే మండలంలో ఇతర గ్రామాలలో కూడా అనార్హులకు పథకాలు దక్కి అర్హులకు నష్టం జరుగుతుందని భయపడుతున్నారు.

## యాదాద్రి చల్లూరు సమ్మక్క సారలమ్మ వద్ద మొక్కులు చెల్లించుకున్న భక్తజనులు



నమస్తే హైదరాబాద్ : రాజాపేట మండలం యాదాద్రి చల్లూరు సమ్మక్క సారలమ్మవన దేవతలకు గురువారం మినీ జాతర సందర్భంగా రెండో రోజు సమ్మక్క దేవతకు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. పరిసర 12 గ్రామాలకు చెందిన భక్తులు యాదగిరిగుట్ట శ్రీ స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తజనులు అధిక సంఖ్యలో చల్లూరు జాతరకు వచ్చి అమ్మవార్ల దర్శనం చేసుకున్నారు. కొబ్బరికాయలు బంగారం సమర్పణ వడి బియ్యం సమర్పణ కోడిమొక్కులు చెల్లించుకున్నారు. అంతకు ముందు రోజు గ్రామంలోని శివాలయం, బొడ్రాయి, గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయం నుంచి డప్పు చప్పులతో జన సందోహం తో జలకడవాలతో శివసత్తుల పూనకాలతో ప్రదర్శనగా వెళ్లి సమ్మక్క సారలమ్మ వనదేవతలకు పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని వనదేవతలకు ఒడిబియాలు గాజులు పసుపు కుంకుమ బెల్లం సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామస్తులు వనదేవతలకు ఎదుర్కోలు నిర్వహించి పాడిపంటలు పుష్కలంగా పండి చల్లంగా దీవించు తల్లి అని వేడుకున్నారు అనంతరం అన్నదానం నిర్వహించారు. అదేవిధంగా చిన్న మేడారంలో సైతం పూజలు నిర్వహించారు. బొడ్రాయి వద్ద కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. గద్దెలను శుద్ధిచేసి పచ్చని తోరణాలు పూలమాలలతో అలంకరించగా పూజారులు ఉచింతల భూపాల్, ఉచింతల ఉపేందర్ లు అమ్మవార్లకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతర నిర్వాహకులు వంచ వీరారెడ్డి స్నేహలత దంపతులు, భీమగాని బాలనరసయ్య, గణపురం శ్రీకాంత్, బింగి కరుణాకర్, మునిగడప కనకయ్య, బడే ఎల్లయ్య, గణపురం మార్కండేయులు, గునుగుల గోవర్ధన్, డిడిగ రమేష్, మాటూరి శ్రీనివాసులు, ఆర్కాల జనార్దన్ రెడ్డి, ఆర్కాల తిరుపతిరెడ్డి ఇతర నిర్వాహకులు భక్తులు చల్లూరు గ్రామ ప్రజలు ప్రముఖులు పాల్గొన్నారు. సమ్మక సారక్క గద్దల వద్ద విద్యుత్ దీపాలతో అలంకరించారు. మండలంలోని చిన్న మేడారం వద్ద కూడా మండమెలిగే పూజలు జరిగాయి.

## మృతురాలి కుటుంబానికి పాండవుల బసవరాజ్ గౌడ్ బియ్యం సాయం



నమస్తే హైదరాబాద్ : రాజపేట మండలం కుర్రారం గ్రామంలో మృతురాలు వల్లూరి లక్ష్మి కుటుంబానికి గురువారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు 50 కిలోల బియ్యాన్ని సాయంగా అందజేశారు. పాండవుల బసవరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో అందించారు. ఈ కార్యక్రమంలో కత్తుల నర్సిరెడ్డి , బాలమల్లయ్య, వల్లూరి సంజీవులు , తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులకు కృతజ్ఞతలు చెప్పారు.

## ముగిసిన ఎమ్మెల్సీ నామినేషన్ల ఘట్టం

కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం ముగిసింది. గురువారం 13 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. ఉపసంహరణ అనంతరం 71 మంది పోటీలో ఉన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 56 మంది, ఉపాధ్యాయ స్థానానికి 15 మంది పోటీ చేస్తున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో వంద నామినేషన్లు దాఖలు కాగా 32 నామినేషన్లను స్క్రూటినిలో తిరస్కరించారు. పట్టభద్రుల స్థానంలో 13 మంది నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. ఉపాధ్యాయ స్థానానికి 17 నామినేషన్లు వచ్చాయి. వాటిలో ఒక నామినేషన్‌ను స్క్రూటినిలో తిరస్కరించారు. ఒకరు నామినేషన్ ఉపసంహరించుకోగా 15 మంది పోటీలో ఉన్నారు. ఈనెల 27న పోలింగ్, మార్చి 3న ఓట్ల లెక్కింపు నిర్వహించి ఫలితాలను ప్రకటిస్తారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థిగా చినమైల్ అంజిరెడ్డి, బహుజన సమాజ్‌వాది పార్టీ అభ్యర్థిగా ప్రసన్న హరికృష్ణ, ఆలిండియా కిసాన్ జనతా పార్టీ అభ్యర్థిగా లంటు చంద్రశేఖర్, తెలంగాణ ప్రజా శక్తి పార్టీ అభ్యర్థిగా దొడ్ల వెంకటేశం, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా సర్దార్ రవీందర్‌సింగ్, విద్యార్థుల రాజకీయ పార్టీ అభ్యర్థిగా బక్క జడ్సన్, ధర్మసమాజ్‌పార్టీ అభ్యర్థిగా మంద జ్యోతి, తెలంగాణ ద్రవిడ ప్రజల పార్టీ అభ్యర్థిగా బొల్లి సుభాష్, నేషనల్ నవ క్రాంతి పార్టీ అభ్యర్థిగా సిలివేరు ఇంద్రగౌడ్ పోటీలో ఉన్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..

NH paper 14-02-25 (4).pmd 4 2/14/2025, 2:21 AM